క్లుప్తంగా

సతీష్‌కుమార్‌కు షాట్‌పుట్‌లో ప్రథమ బహుమతి



విద్యార్థి సతీష్‌కుమార్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సూర్యాపేటటౌన్ : జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు (జీజీసీ) చెందిన పదోతరగతి విద్యార్థి సతీష్‌కుమార్‌కు జిల్లా ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం జక్కి ఆంధ్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని సన్మానించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుంటి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, సుంకరి, లింగమూర్తి, పద్మ, పద్మావతి, సువర్ణ, హరిత, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా నగేష్‌నాయక్



నియామక పత్రం అందుకుంటున్న నగేష్

అర్వపల్లి : అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రెగ్యులర్ వైద్యాధికారిగా డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ నియమితులయ్యారు. ఆయన డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం నుంచి బుధవారం నియామక ఉత్తర్వులను అందుకున్నారు. నగేష్‌నాయక్ ఇప్పటి వరకు జాజిరెడ్డిగూడెం పల్లెదవాఖానకు కాంట్రాక్ట్ డాక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయనను రెగ్యులర్ డాక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

దరఖాస్తుల ఆహ్వానం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో పీజీటీ ఇంగ్లిష్, జేఎల్ ఎకనామిక్స్ సబ్జెక్ట్‌లను బోధించేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అర్హులైన మహిళలు పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



డి.కొత్తపల్లిలో రామలింగంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సామేలు

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బెల్లి సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేలు సైదులును పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన రామలింగం పక్షవాతంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్, పానుగంటి నర్సింహారెడ్డి, కొండ మల్లేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు జాతీయ సాధన సర్వే పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులకు బుధవారం జాతీయ సాధన సర్వే పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఐ.శాంతయ్య పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. అనంతరం అదే పాఠశాలలో గల అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేసి చిన్నారులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి ఉన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి



సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ



నాగారం : కార్మికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ఐలయ్య

సూర్యాపేటటౌన్ : సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ మోసాలను నివారించడంలో యువత, విద్యార్థులు ప్రథమంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. డబ్బును లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఫోన్‌కాల్స్‌తో, మెసేజెస్ ద్వారా, సోషల్ మీడియా లింక్స్ ద్వారా ప్రజలను సంప్రదించి బహుమతులు, ఉచితాలు ఆశచూపి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారని అన్నారు. ఎవరైనా ఫోన్ ద్వారా లేదా, ఎస్‌ఎంఎస్‌ల ద్వారా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సోషల్ నెట్‌వర్క్‌లతో సంప్రదించి ఆఫర్స్ ఉన్నాయని అంటే దీని వెనుక సైబర్ మోసగాళ్లు ఉన్నారని గుర్తుపెట్టుకోవాలి సూచించారు. ఇలాంటి వాటికి స్పందించి వ్యక్తి గత బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పొద్దని, నగదు బదిలీ చేయవద్దన్నారు. లోన్ యాప్‌ల ద్వారా వ్యక్తిగత రుణాలు తీసుకోవద్దని, ఏటీఎం కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్ వివరాలు అపరిచితులకు తెలపవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించి కేసు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, సైబర్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నాగారం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ ఎం.ఐలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారంబంగ్లాలో సూర్యాపేట–జనగాం జాతీయ రహదారి వెంట ఉన్న రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలతో మంది మోసపోయి తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారని, ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం బ్యాంక్ వివరాలు, ఏటీఎం నంబర్లు, ఓటీపీ తదితర వాటిని బహిర్గతం చేయవద్దన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలను అరికట్టాలని ధర్నా



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్‌దుకాణాలే దర్శనమిస్తున్నాయని, ప్రభుత్వం వాటిని వెంటనే అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సక్క డిమాండ్ చేశారు. బెల్ట్ దుకాణాలను రద్దు చేసి మత్తు పదార్థాలను అరికట్టాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆయా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తుండడంతో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారని తెలిపారు. ఆలయాలు, విద్యాసంస్థలకు సమీపంలో ఉన్న వైన్‌షాపులను సైతం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రామలింగమ్మ, కావ్య, సైదమ్మ, మంగమ్మ, జయసుధ, ఉపేంద్ర, లింగయ్య, ప్రవీణ్, అశోక్‌రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లంపల్లి వీఓఏ విధుల నుంచి తొలగింపు

అర్వపల్లి : మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో వీఓఏ పద్మ ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా పనిచేయడంతో ఆమెను కలెక్టర్ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగిస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వీవీ అప్పారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

తుంగతుర్తి : తాటిచెట్టు పైనుంచి పడి ఓ గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చామకూరి వీరసోములు రోజు వారీగా తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడ్డాడు. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు.

వరినారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



వరినారు మడిని పరిశీలిస్తున్న ఏఓ కృష్ణకాంత్

నాగారం : చలి ప్రభావం నుంచి వరినారుకు రక్షణ కల్పించేందుకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతుల వరినారు మడులను పరిశీలించి మాట్లాడారు. చలి ప్రభావంతో నారుమడుల్లో నారు ఎదగక పోవడం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారడం, కొన్నిసార్లు నారు చనిపోవడం వంటి వాటిపై రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వరినారు మడులకు ఉదయం పూట ఏ రోజుకారోజు కొత్త నీరు పెట్టుకుంటే నారు ఎదుగుదల బాగుంటుందని, రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దాని మీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని, జింక్ లోపంతో ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడతాయన్నారు. దీని నివారణకు జింక్ సల్ఫేట్ 2గ్రాముల నీటికి కలిపి పిచికారీ చేయాలని, చలితీవ్రత ఎక్కువగా మంచుతో కూడిన వాతావరణం ఉంటే అగ్గితెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజోల్ 0.6గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే మండలంలో ఈ యాసంగిలో సుమారు 16,500ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని, దీనిలో అధిక భాగం 15వేల ఎకరాలకుపైగా వరి సాగైయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు ఉన్నారు.

ఓరుగంటి సత్యనారాయణ చిత్రపటానికి నివాళి



సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యుగేంధర్‌రావు

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, తిరుపతి ఉన్నారు.

భిక్షం కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన ఒగ్గు భిక్షం ఇటీవల మృతి చెందాడు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఒగ్గు సైదులు, పెద్ద నాగయ్య, మున్నా లింగయ్య, గోపి, ప్రదీప్, చిన్న సైదులు, జానయ్య, వేణు, గోపికృష్ణ, భిక్షం, చిన్ని, చంద్రయ్య ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం

పెన్‌పహాడ్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులందరూ తనకు మద్దతు తెలిపి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్నలతో కలిసి ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా బాధ్యులు సీహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అయ్యప్పమాలధారుల ఇరుముడి



ఇరుముడులతో అయ్యప్ప మాలాధారులు

నూతనకల్ : మండల కేంద్రంలోని శ్రీశంభులింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మాలధారులు అయ్యప్ప ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించి 41రోజులు దీక్షలు చేపట్టి అయ్యప్ప దర్శనం కోసం శబరికి తరలివెళ్లారు. కార్యక్రమంలో మాలధారులు నాగం సుధాకర్‌రెడ్డి, కల్లెం కృష్ణారెడ్డి, బాణాల కిరణ్, మహేందర్‌రెడ్డి, మధు ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల, గాజులమల్కాపురం, చెట్లముకుందాపురం, చినగారకుంట తండా తదితర గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను బుధవారం ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ సంజీవయ్య పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని కుంటపల్లి, కుక్కడం, గుమ్మడవెల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. వారి వెంట బీఎల్‌ఓలు, తదితరులు ఉన్నారు.

పట్టణ సీఐగా వీరరాఘవులు



సూర్యాపేట టౌన్ : సూర్యాపేట పట్టణ సీఐగా పి.వీరరాఘవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజశేఖర్‌ను సూర్యాపేట రూరల్ సీఐగా బదిలీ కావడంతో నూతన సీఐగా వీరరాఘవులు ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐలు, సిబ్బంది పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ఇంతకాలం పట్టణ సీఐగా పనిచేసిన రాజశేఖర్‌ను సన్మానించారు.

యాసంగి సాగుకు సన్నద్ధం

- పుష్కలమైన నీటితో వరిసాగుకే మొగ్గు
- నిండుకుండలా మారిన చెరువులు
- సాగర్ నీటిపై భరోసా



అనాజిపురంలో వరి విత్తనాలు చల్లుతున్న రైతులు

పెన్‌పహాడ్: వానాకాలం సీజన్ వరిపంటను విక్రయించిన రైతులు యాసంగి సాగుపై దృష్టి పెట్టారు. వడ్లు నానాబెట్టి మండెపోస్తున్నారు. యాసంగిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశముందనే ఉద్దేశంతో కొందరు రైతులు ముందస్తుగానే వరిపంటను సాగు చేసేందుకు నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు. వానాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉంది. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసే అవకాశముండటంతో పలువురు రైతులు యాసంగిలో వరిపంటను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

వరి సాగుకే మొగ్గు..

మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే యాసంగి సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. వానాకాలంలో వరి పంటను సాగు చేసిన రైతులు నీరు పుష్కలంగా ఉండటంతో అదే స్ఫూర్తితో యాసంగిలో సైతం వరిపంటను సాగు చేసేందుకు ముందుకొస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ వివిధ పంటల సాగు అంచనాలతో యాసంగి ప్రణాళికను రూపొందించింది. గతంలో కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఈ యాసంగిలో సాగు విస్తీర్ణం పెరగనుంది. గతేడాది యాసంగిలో 30వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయగా ఈ సారి 32వేల ఎకరాల వరకు సాగు చేయనున్నారు.

బోరుబావుల నీటికి తోడుగా..

వానాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలన్నీ నిండి జలకళను సంతరించుకుంటున్నాయి. వాగులు, వంకలు పారడంతో భూగర్భ జలాలు పెరిగాయి. వ్యవసాయ బావుల్లోని నీటికి తోడుగా సాగర్ కాలువ నీటి సరఫరాపై భరోసాతో పలువురు రైతులు వరి పంటను సాగు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. గతంలో వానాకాలంలో వరి పంటను సాగు చేసిన పలువురు రైతులు యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేసేందుకు ప్రాధాన్యమిచ్చేవారు. అయితే సాగునీటి లభ్యత ఉండటంతో పాటు కోతుల బెడద కారణంగా ఆరుతడి పంటలను సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. వ్యవసాయ అధికారులు పంటల మార్పిడి విధానంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఏలాంటి నీటి ఆధారం లేని రైతులు మాత్రమే ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు



జెండాఊపి 2కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి నిర్వహించిన 2కే రన్‌ను అదనపు కలెక్టర్ రాంబాబు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయడానికి జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అర్బన్‌డే సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కే రన్ ప్రారంభించడం హర్షణీయమన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడారు. సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కమిషనర్ శ్రీనివాస్, ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, ఎస్‌ఐలు సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం.సురేష్, బూర సతీష్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దీన్, ఎస్‌ఎస్‌ఆర్ ప్రసాద్, యాదగిరి, మనోజ్, ఎన్వీరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మెప్మా ఇన్‌చార్జ్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిపోల్లో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి



సూర్యాపేట ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పెట్టి 3వేల బస్సులను రద్దుచేసి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రద్దయిన బస్సులను వెంటనే పునరుద్ధరించి కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచితం బస్సు పథకాన్ని హర్షిస్తున్నామని, అదేవిధంగా 3వేల బస్సులు రద్దు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ జిల్లా నాయకుడు గొడ్డలి నర్సయ్య, డివిజన్ నాయకులు సయ్యద్, వీరబాబు, మారసాని చంద్రకళ, సూరం రేణుక, సంతోషిమాతా, మోహన్, నారాయణ, రమేష్, ప్రసాద్, జలంధర్, ఎల్లమ్మ, పద్మ, విజయ్, రాము, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి



ఎంఈఓకు దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు అందజేస్తున్న దాత కృష్ణకుమార్

సూర్యాపేట : జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, పర్యావరణ వేత్త, రచయిత పెండెం కృష్ణకుమార్ అన్నారు. బుధవారం సూర్యాపేటలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్‌కు 14రకాల దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, వాటర్ క్యాన్, గోడ గడియారం, క్లాత్ బ్యాగ్స్ అందజేశారు. అనంతరం కృష్ణకుమార్ మాట్లాడారు. జాతీయ నాయకులు, శాస్త్రవేత్తలు ఎంతో మంది మన దేశానికి చేసిన కృషిని మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారిని ఆదర్శంగా తీసుకొని వారి మార్గంలో పయనించాలని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. దాత పెండెం కృష్ణకుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం క్రీడా సామగ్రిని, దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దక్షిణ భారతదేశ సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సతీష్‌బాబు, నీరజలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నిరసన



తిరుమలగిరి : కేజీబీవీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు




నూతనకల్‌లో..

తిరుమలగిరి : సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల ఎదుట మధ్యాహ్న సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీఎం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే ఈనెల 9నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు లక్ష్మీనారాయణ, శ్రీను, సుష్మిత, కవిత, వాణి, సోమేశ్వర్, సోమేష్, నరేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.


సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నూతనకల్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల పరిధిలోని గుండ్లసింగారం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 6, 7తేదీల్లో నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 9నుంచి జిల్లా స్థాయిలో సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల కమిటీల ఎన్నిక




శివనాయక్, పెన్‌పహాడ్ అధ్యక్షుడు




అశోక్‌యాదవ్, నూతనకల్ అధ్యక్షుడు



శిగ నసీర్‌గౌడ్, అర్వపల్లి అధ్యక్షుడు



కూజ ఎల్లేష్, మద్దిరాల అధ్యక్షుడు



ప్రశాంత్‌కుమార్, జిల్లా కార్యదర్శి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మొర్సకుంటతండాకు చెందిన భూక్య శివనాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందినట్లు బుధవారం తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన మీసాల ప్రశాంత్ కుమార్ ఎన్నికయ్యారు.

నూతనకల్ అధ్యక్షుడిగా అశోక్

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పసుల అశోక్‌యాదవ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బుధవారం రెండోసారి ఎన్నికయ్యారు. అదే విధంగా మండల ఉపాధ్యక్షుడిగా పాల్వాయి కార్తీక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పసుల అశోక్‌యాదవ్ మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఓటేసిన యువతి, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అర్వపల్లి అధ్యక్షుడిగా శిగ నసీర్‌గౌడ్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన శిగ నసీర్‌గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికయ్యారు. అలాగే అర్వపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుంభం సతీష్ గెలుపొందారు. ఈ సందర్భంగా బుధవారం నసీర్‌గౌడ్ మాట్లాడారు. మండలంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తానని, భారీ మెజార్టీతో ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్దిరాల అధ్యక్షుడిగా ఎల్లేష్

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కూజ ఎల్లేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.అమీర్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.కృష్ణమాచారి అన్నారు. బుధవారం మండలంలోని తొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి, జామెంట్రీ బాక్సులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, వై.నర్సయ్య, గోపాల్‌కిషన్, డాక్టర్ గోవర్ధన్, వేముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.